తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం  సూర్యాపేట  యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం
10 అక్టోబర్ 2025

పేజీలు : 8

Follow :



## విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు..

**రామన్నపేట, అక్టోబర్ 9 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 8,9,10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్జీవో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ మేడి ముకుందం మాట్లాడుతూ.. హెచ్ ఐ వి సోకడం, సోకినవారిపట్ల నడుచుకునే విధానం తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ హెచ్ఐవి /ఎయిడ్స్ ల వల్ల జరిగే పరిణామాలు తెలియజేసి కౌమార దశలోని విద్యార్థులు సమాజంలో జరిగే వివిధ అంశాలపై తొందరగా ప్రభావితమై మీ యొక్క భావి జీవితాలను ప్రమాదంలో పడేసుకోవద్దని, చెడు ఆలోచనల వైపు మళ్ళకుండా చదువుపై దృష్టి పెట్టి సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మంజుల, త్రివేణి ప్రసాద్, రేవతి, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం,సునిత, నాగలక్ష్మి , గణేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## బీసీల నోటి కాడి ముద్ద గుంజుకోవడం సబబు కాదు

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్



**మాడ్గులపల్లి అక్టోబర్ 9(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలోబీసీలకు42శాతంరిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీచేసిన తీర్మానం ఆధారంగా జీవో ను విడుదల చేసిన అగ్రకుల నాయకులు న్యాయ స్థానాన్ని అడ్డుపెట్టుకొని బీసీల నోటి కాడిముద్దని లాక్కుంటున్నారని తెలంగాణ బీసీ సంక్షేమసంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ కల్పించే హక్కు రాజ్యాధికారంలో ఉన్నప్పటికీ సరైన ప్రాతిపదిక లేకుండా ప్రభుత్వం జీవో విడుదల చేయడం అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ సరైన పత్రాలు లేవన్న కారణంతో రిజర్వేషన్లను నిలిపివేసిస్తూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే విధంగా అన్ని పార్టీలలోని అగ్రకుల నాయకులు చక్రం తిప్పారని ఆరోపించారు.తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు కలిసి పార్టీలకతీతంగా పోరాడితే తప్ప 42 శాతం రిజర్వేషన్ హక్కును సాధించుకోలేమన్నారు. బీసీ సమాజం యావత్తు మరొకసారి రోడ్లమీదకి వచ్చి పోరాడే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనుగదొక్కాలని చూస్తున్న అగ్రకుల నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని ఆయన అన్నారు.

## సమాచార హక్కు ద్వారా పారదర్శకత పాలన అందుతుంది

**కోదాడ, అక్టోబర్ 9 (జనంసాక్షి):**
కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా సమాచార హక్కు పై సెమినార్ నిర్వహించారు.అనంతరం ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కె.ఆర్.ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి ఉయ్యాల నరసయ్య పాల్గొన్నారు. ముందుగా సమాచార హక్కు గురించి కళాశాల సీనియర్ అసిస్టెంట్ కె.శాంతయ్య మాట్లాడుతూ. ఈ సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో అధికారులకు బాధ్యత పారదర్శకత పెరుగుతుందని ఆయన అన్నారు. ఉయ్యాల నరసయ్య మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం భారత ప్రజలకు సమాచారాన్ని పొందే హక్కు ఉంటుందని అన్నారు. దీనిద్వారా ఉద్యోగస్తుల్లో, పాలనాధికారుల్లో జవాబుదారితనాన్ని పెంచడానికి, అవినీతిని అరికట్టడానికి ఇది మరింత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పౌరులకు కావాల్సిన సమాచారాన్ని అధికార యంత్రాంగాన్ని అడిగినప్పుడు సకాలంలో వారు అందించాల్సిన బాధ్యత వారికి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. సమాచార హక్కు అనేది పౌరుల వాక్ స్వాతంత్ర్యమని, భావ ప్రకటన స్వేచ్ఛలో ఒక భాగమని, ఈ చట్టాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సమాచారంపై పౌరులకు సమాచారం ఉన్నప్పుడు నిఘా పెట్టడానికి అవకాశం ఉంటుందని, ఇలా ఉండటం వలన పాలించే వాళ్లను సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడడానికి అవకాశం ఉంటుందని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు ఆర్. పిచ్చిరెడ్డి జి. యాదగిరి, వి.బలబీమ రావు, ఆర్.రమేష్, బి. రమేష్ బాబు, కె. రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, పి.తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్.కె. ముస్తఫా, ఎస్.కె ఆరిఫ్, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు లతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.



గత మూడు రోజుల నుండి కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో మండల వ్యాప్తంగా ప్రజలు, మూగ జీవాలు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు కరెంట్ సరిగా రాకపోవడంతో ప్రజలు ఉక్కపోత, దోమలతో సతమతమవుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండలు, ఉక్కపోత సాయంత్రం నుండి అర్ధ రాత్రి వరకు భారీ ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తుండంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భారీ వర్షాలతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు, సీనియర్ సిటీజన్స్ అప్రమత్తంగా ఉండాలని అధికారులు పలు సూచనలు చేస్తున్నారు.
జనంసాక్షి ,కొండమల్లేపల్లి.

## గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రభంజనం

**దేవరకొండ, అక్టోబర్ 09(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎస్ శివాని,ఆర్ సుమలత, పూజ, శ్రావణి,ప్రతిష్ట, సౌజన్య కొలీజియట్ టోర్నమెంట్ యోగా పోటీలో ప్రథమ బహుమతి పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈ నెల 7వ తేదీన నిర్వహించిన పాల్గొని తమ కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని పీడీ మహేశ్వరి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఎస్. శివాని, ఆర్. సుమలత, ఎస్. సౌజన్య. సౌత్ జోన్ నేషనల్స్ యోగ లోకు ఎంపిక కావడం శుభ పరిమాణం అని తెలిపారు.



## బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

○నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్

○డివిజన్ నాయకులతో ముఖ్య సమావేశం





**ఖమ్మం (జనంసాక్షి):**
కేంద్ర ఎన్నికల కమిషన్,బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఖమ్మం పట్టణ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశానుసారము టిపిసిసి సూచన మేరకు ప్రతి డివిజన్ నుండి 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తికి ఒక ఓటు అనేది రాజ్యాంగానికి మూల స్తంభం అని ఈ వ్యవహారంలో తీసి ఆ నిర్వచించడం లేదని ధ్వజమెత్తారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. బీహార్ లో ఓటర్ల లిస్ట్ లో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాలని కోరారు. అంతే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు రబాని, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ గౌజ్, నగర మైనరిటీ అధ్యక్షుడు అబ్బాస్, ఖమ్మం ఎన్ఎస్ యూఐ నగర అధ్యక్షుడు యశ్వంత్, ఖమ్మం నగర డివిజన్ ప్రెసిడెంట్స్ రమేష్, శ్రీనివాస్, కనకరాజు, పూర్ణచంద్, మహమూద్, వెంకటయ్య, సుగుణ, కృష్ణ, రమేష్, రవి, రాజీ, ప్రవీణ్, ప్రసాద్, యాకూబ్ పాషా, అబ్దుల్ అహద్, జని, జహీర్, శ్రీనివాస్, విరయ, జనిమియ, శ్రీనివాస్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రియాజ్, గజ్జి సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పిడిషన్ వెనక్కి తీసుకోకుంటే తిరుగుబాటు తప్పదు



**చింతపల్లి, అక్టోబర్ 09(జనం సాక్షి)**
పిడిషన్ వెనక్కి తీసుకోకుంటే తిరుగుబాటు తప్పదని కాన్సిరాం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు భావండ్లపల్లి చెన్నయ్య అన్నారు.. ఆయన మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ఆధిపత్య కులాల కుట్రను రాజకీయ సమాధి చేద్దాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకువచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును జీర్ణించుకోలేని ఆధిపత్య కులాల కులాల నాయకులు ఎన్నో కుట్రలు చేసి బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డు కున్నారు.ఇప్పటికైనా బీసీ నాయకులు మేల్కొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పదవులకు మహనీయులు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన పోరాట మార్గంలో రాజ్యాధికారాన్ని సాధించుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉంది భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్న వర్గాలను రాజకీయ సమాధి చేయాల్సిన అవసరం ఉన్నది..అలాగే 42 శాతం బీసీ బిల్లును ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాగైనా బిల్లును పాస్ చేసి ఎన్నికలు తొందరగా నిర్వహించాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కంటైనర్ లారీ ఢీకొని హోంగార్డు మృతి




**రామన్నపేట, అక్టోబర్ 9 (జనంసాక్షి)**
కంటైనర్ లారీ ఢీకొని హోంగార్డు మృతి చెందిన సంఘటన రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్లో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



మండలం లోని సిరిపురం గ్రామానికి చెందిన కూరెళ్ళ ఉపేందర్ చారి (36) రామన్నపేట పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే వాహనాల తనిఖీలో భాగంగా మండల కేంద్రంలో తెల్లవారుజామున సుభాష్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ అతివేగంతో... అజాగ్రత్తగా అతనిపై నుండి దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలం వద్ద పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతనికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## హోంగార్డు కుటుంబానికి పోలీసుల చేయూత..



**రామన్నపేట అక్టోబర్ 9 (జనంసాక్షి):**
రామన్నపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కూరెళ్ళ ఉపేందర్ చారి గురువారం ఉదయం రామన్నపేటలో విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబానికి అండగా తక్షణమే సిపి సుధీర్ బాబు రాచకొండ హోంగార్డ్ సంక్షేమం నుంచి 10,000 రూపాయలు, భువనగిరి హెడ్ క్వార్టర్స్ తరపున అడిషనల్ ఎస్పీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు, హెచ్ సి సి, ఉమెన్ పి సి ఎస్ కలిసి లక్ష రూపాయలను అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్, అడ్మిన్ ఆర్ ఐ శ్రీనివాస్ హెడ్ క్వార్టర్స్ తరపున ఉపేందర్ చారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు.

## ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ



**మునగాల, అక్టోబర్9 ( జనంసాక్షి):**
మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి గురువారం బహుకరించారు. ఇట్టి ప్రింటర్ ను జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నళిని దంపతులు తహసిల్దార్ సరితకు అందజేశారు. కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్ ను అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నపేట భవిత సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్



**రామన్నపేట, అక్టోబర్ 9 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశానుసారం మనోన్యాయ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. విద్యార్థులకున్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపిస్ట్ శ్వేత, విద్యార్థులు ఉన్నారు.



## బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్..

**చింతపల్లి, అక్టోబర్ 09(జనం సాక్షి)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు..ఆయన మాట్లాడుతూ మా బీసీలను పిచ్చోళ్లను చేస్తూ హైకోర్టు, సుప్రీం కోర్టు చుట్టూ చూసేలా చేసి మమ్ముల్ని మోసగించే ప్రయత్నం చేస్తున్నరంటూ మండిపడ్డారు.బీసీలకు హక్కుగా రావాల్సిన రిజర్వేషన్ దక్కాల్సిందే అన్నారు.ఇప్పటికైనా కోర్టుకు సరైన నివేదికను ఇచ్చి బీసీలకు రాజకీయంగా జరుగుతున్నటువంటి అన్యాయాలను వివరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల శాఖ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, గోదుగు శ్రీను, చెనమోని రాములు, దావా శ్రీనివాస్, కుకుడపు రామకృష్ణ,గుర్రం వెంకటరమణ, బొడ్డు మహేష్, ఉప్పరమోని కిరణ్, పాల్గొన్నారు..

## నేడు హెల్త్‌పై హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల హెల్త్‌పై హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా నేటి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ హాస్పిటల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకమైన హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నేడు ఓపీ ఫీజు లేదన్నారు.దీర్ఘకాల వ్యాధులు, నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస నొప్పులు, నరాల బలహీనత, కిడ్నీ వ్యాధులు, షుగర్, బిపి వంటి సమస్యలకు నిపుణులు అందుబాటులో ఉంటారని అన్నారు.అవసరమైన రోగులకు ఈసీజీ, ఎక్స్‌రే, అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ సౌకర్యంతో పాటు అన్ని రకాల ఇన్సూరెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత డయాలసిస్ సేవలు, కిడ్నీకి సంబంధించిన చికిత్సలు, విరిగిన ఎముకలకు ఉచిత శస్త్రచికిత్సలు కూడా చేయనున్నట్లు పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్స్ 7075941757, 9949641757 లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ వైద్యులు, నిర్వాహకులు కోరారు.

## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్సీ

**హాలియా, అక్టోబర్ 9 జనంసాక్షి :**
నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన హాలియా పట్టణ మున్సిపల్ మాజీ కోఆప్షన్ చాపల సైదులు బంధువులు నిడమనూరు గ్రామానికి చెందిన వారు గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకొగా అట్టి బాధిత కుటుంబానికి మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ వో సి ను ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం సి కోటిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కలకొండ వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకులు అంజద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాల రిజర్వేషన్లు 20 శాతంకు పెంచాలి



హాలియా, అక్టోబర్ 9 జనంసాక్షి :
నాగార్జున సాగర్ నియోజక వర్గ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం స్థానికంగా గురువారం నిర్వహించగా పాల్గొన్న గౌడ కులస్తులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజిక వర్గాల కు 17 శాతం రిజర్వేషన్లు మద్యం దుకాణాల లో కల్పించగా.. అది 20 శాతం కు పెంచాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తులు కేటాయించిన మద్యం దుకాణాల్లో బినామీ లు కలుగజేసుకోవద్దని హెచ్చరించారు. నాగార్జున సాగర్ నియోజక వర్గం లో రానున్న రోజుల్లో మాజీ చల కుర్తి శాసన సభ్యులు నిమ్మల రాములు గౌడ్, బహుజన రాజ్యాధికారం కోసం పాటు పడిన శరర్దాయి పాపన్న గౌడ్ విగ్రహాల ఏర్పాటు సంఘం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీరాములు, గౌడ కులస్తులు కాకునూరు నారాయణ గౌడ్, రఘు గౌడ్, రమేష్ గౌడ, హొట్నంటుమల్లేష్ గౌడ్, పోలగాని నరసింహా గౌడ్, పోషం శ్రీనివాస్ గౌడ్, పోలగాని సైదులు గౌడ్, రావుల వెంకటేశ్వర్లు గౌడ్, గుండెబోయిన వేణు గౌడ్ అన్ని మండలాల నుండి గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

**సిజెఐ బి.ఆర్ గవాయి దాడి ఘటన న్యాయ వ్యవస్థను దెబ్బతీసే కుట్ర సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**భువనగిరి, అక్టోబర్ 9(జనంసాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన నిత్యం ప్రజల కోస%శీ% పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే ప్రజల గొంతుకగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఉప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉ%శీ%దని, సిపిఐ కి బలం ఉన్నచోట్ల జడ్పీటీసీ లుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడ చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, కల్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఏశాల అశోక్, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

బీసీ రిజర్వేషన్ల విషయంలో నేటి రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్లు బీసీలకు రావాల్సిన హక్కు అని అన్నారు.బీసీ రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటు తేలని నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.బీసీలకు రావాల్సిన ఉద్యోగాలు, పదవులు దక్కడం లేదని పేర్కొన్నారు.అన్ని పార్టీలలో ఉన్న బీసీ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున గెలిపించుకొని అసెంబ్లీలో కూర్చోబెడతామని అన్నారు.తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు నేటి రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభం నాగరాజు, మీర్ అక్బర్, చాంద్ పాషా, సైదులు, సూపర్ సైదులు, ఆవుల అంజయ్య, లింగాల సైదులు,బొమ్మగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**భువనగిరి, రూరల్ అక్టోబర్ 9(జనంసాక్షి)**

జరగబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిథ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల, మండలాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు, మద్యం, అలవికాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కూకుంట్ల కృష్ణ, సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కడం కేజీబీవీ లో పోషణ మాసం కార్యక్రమం

## విటమిన్స్ మినరల్స్ పై విద్యార్థులకు అవగాహన

**మాడ్గులపల్లి అక్టోబర్ 9(జనంసాక్షి):**

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని వేములపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం పోషణ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐసిడియస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు కిషోర్ బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కలిగించారు. విటమిన్ మినరల్స్ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజార్లు నాగమణి, లక్ష్మి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కుక్కడం ప్రిన్సిపల్ వసంత , ఉపాధ్యాయ బృందం , ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, ఎ ఎన్ ఎం ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు ఊర్మిళ, జానకి, తిరుపతమ్మ, రజిత, సుశీల, మరియమ్మ లతోపాటుఆశ వర్కర్లు ,కిషోరబలికలు తదితరులు పాల్గొన్నారు.





## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి, అక్టోబర్ 09(జనంసాక్షి)**

పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ సక్కుబాయి అన్నారు.చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. ఆమె మాట్లాడుతూ పాలు గుడ్లు పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. యుక్త వయసు వచ్చిన అమ్మాయిలకు మాత్రమే వివాహాలు నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల సంరక్షణ కోసం టీచర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి, అంగన్ వాడి టీచర్లు పారిజాత, బాధపల్లి స్వప్న, బాధపల్లి ప్రభావతి, లీలావతి, యాదమ్మ, ఆయలు,తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డు కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**రామన్నపేట, అక్టోబర్ 9 (జనంసాక్షి):**

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన హెూంగార్డు ఉపేందర్ చారి గురువారం రామన్నపేట లో పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తూ కంటైనర్ లారీ ఢీకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని స్వగృహానికి వెళ్లి ఉపేందర్ చారి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానని 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ , పూస బాలకిషన్ , గోదాసు పృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపేందర్ చారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**రామన్నపేట, అక్టోబర్ 9 (జనంసాక్షి):**

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన హెూంగార్డు ఉపేందర్ చారి గురువారం రామన్నపేట లో పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తూ కంటైనర్ లారీ ఢీకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని స్వగృహానికి వెళ్లి ఉపేందర్ చారి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానని 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ , పూస బాలకిషన్ , గోదాసు పృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించిన
# ఉస్మానియా విశ్వవిద్యాలయం

**కల్లూరు అక్టోబర్ 09(జనంసాక్షి)**



ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ గవర్నర్ హైద్రబాద్ రాష్ట్ర మొట్ట మొదటి చిట్టచివరి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు జీవితం–సాహిత్యం అనే అశం పై తెలుగు శాఖ కు సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం మధ్యాహ్నం మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించింది.ప్రస్తుత సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానంద రావు ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించారు.ఖమ్మం జిల్లా మండల కేంద్రం కల్లూరు కు చెందిన కోటూరి మానవతారాయ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు.ఓయూ న్యాయ కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన మానవతారాయ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం లో శాశ్వత సభ్యునిగా కొనసాగుతున్నారు. విద్యార్థి నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ గా నిరుద్యోగుల తరపున అనేక పోరాటాలుచేశారు.కాంగ్రెస్ పార్టీలో మానవతారాయ్ రెండు సార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.పదేళ్ళ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పని చేసి కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుతం కీలకంగా పని చేస్తున్న మానావతారాయ్ కి డాక్టరేట్ రావటం పట్ల పలువురు అధ్యాపకులు ఆచార్యులు న్యాయవాదులు, విద్యార్థి నిరుద్యోగులు కాంగ్రెసు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

**కల్లూరు అక్టోబర్ 09 (జనంసాక్షి)**

కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బోయినపల్లి, లింగాల గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ పసుమర్తి చంద్రరావుల తో పాటు పలువురు పార్టీ శ్రేణులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల రాము అమ్మమ్మ పోట్రు సావిత్రమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె దశదినకర్మ కార్యక్రమం గురువారం జరిగింది. అదేవిధంగా లింగాల గ్రామానికి చెందిన మేకల సిమోన్ దశదినకర్మ కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కీసర మోహన్ రెడ్డి, పోట్రు సత్యం, పోట్రు అర్జునరావు, బత్తుల రాము, ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి అనిమిరెడ్డి, దేవరపల్లి మంగపతి రావు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, తాళ్ల వెంకటేశ్వర్లు, నల్లగట్ల పుల్లయ్య,యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నర్సింహారావు , సోషల్ మీడియా బాధ్యులు సయ్యద్ బాజీ , ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు , బీరవెల్లి మాధవ్ , బొల్లె పోగు రవికుమార్ , మోకర విజయరావ్, దామాల రాజు, బైర్లకాంతారావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**గుండాల, అక్టోబర్ 09(జనంసాక్షి)**



బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బస్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో గుండాల మండలం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, యువజన అధ్యక్షుడు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, గడ్డం వీరన్నను అరెస్టు చేసి బైండోవర్ కేసు చేసి పెట్టి విడుదల చేశారు.

## పొంగులేటి మహేందర్ రెడ్డి వాణి దంపతుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**కల్లూరు అక్టోబర్ 09(జనంసాక్షి)**





కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రాజకీయ పుర ప్రముఖులు పొంగులేటి మహేందర్ రెడ్డి వాణి దంపతుల ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో గల శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరంలో గురువారం వందలాది మంది భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏడాది భక్తులకు, పేదలకు సాయిబాబా ఆలయంలోఅన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు పొంగులేటి మహేందర్ రెడ్డి వాణి దంపతులుతెలిపారు. సాయినాధుని ఆశీస్సులతో ప్రజలంతా పాడిపంటలతో సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా తొలుత షిరిడి సాయి రామ ధ్యాన మందిరంలో ఆలయ అర్చకులు ఎలమంచిలి మధుసూదనా శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామావళి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో సాయిబాబాను దర్శకునిచుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. అనంతరం సుమారు 500 కు పైగా భక్తులకు పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం నిర్వాక కమిటీ ఆధ్వర్యంలో పొంగులేటి మహేందర్ రెడ్డి వాణి దంపతులను శాలువాలతో సత్కరించి సాయిబాబా మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావుగౌడ్ , ఆరే శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు నాగరాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు కొప్పరపు బలరాం బొగ్గవరపు మురళీకృష్ణ, , గార్లపాటి శ్రీనివాసరావు, గూగులోతు బావాజీ, తదితరులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



## యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పంపిణీ

**దమ్మపేట అక్టోబర్ 9 (జనంసాక్షి):**

దమ్మపేట మండలం మందలపల్లి హైస్కూల్లో యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతు సహాయం చేయాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే జామెంట్రీ బాక్స్ అందించి తమ విద్యార్థులకు ప్రోత్సహించిన ఫౌండేషన్,ఫౌండేషన్ ముఖ్య సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఫౌండేషన్ ముఖ్య సభ్యులు సయ్యద్ అమీర్ జానీ,జంగా చంద్ర శేఖర్,తుపాకుల రాజా,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఉన్మాదాన్ని ఎక్కిస్తున్న బీజేపీ
## కారేపల్లిలో చేగువేరా వర్ధంతి

**కారేపల్లి, ఆక్టోబర్09(జనంసాక్షి) :**

దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాని నుండి వ్యతిరేకత లేకుండా చేసుకునే పనిలో యువతలో ఉన్మాద బావాజాలాన్ని ఎక్కించే ప్రయత్నం చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ విమర్శించారు. గురువారం కారేపల్లిలో చేగువేరా వర్ధంతిని నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్బంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ చేగువేరా జీవితాంతం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. సామ్ర్యావాదంతో ముప్పుపై యువతను చైతన్యం చేసి యూత్ ఐకాన్‌గా మారారన్నారు. ప్రజాస్వామ్య భారత దేశంలో రాజ్యాంగాన్ని రక్షించే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై సనాతన ధర్మం పేరుతో మతోన్మాద మూకలు దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన బిజెపి ఉన్మాద భావజాల ఫలితమేనన్నారు. దీనిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ఇఎెఔ గడ్డం దిలీప్ కుమార్, యర్నాగి సంపత్ ,సలీం, చిలుముల కమలాకర్, అదెర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీఐ కేంద్రాలతోనే రైతుకు మద్దతు ధర

## రైతులకు అవగాహన సదస్సులో ఏఎంసీ కార్యదర్శి ఈ.నరేష్‌కుమార్



కారేపల్లి, ఆక్టోబర్09(జనంసాక్షి) : రైతులు తమ పత్తి ని సీసీఐ కేంద్రాలలోనే అమ్మకాలు చేసుకోవాలని ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ నరేష్‌కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి మండలం లో సీసీఐ పత్తి కొనుగోళ్లపై రైతులకు అవగాహణ కల్పించారు. కారేపల్లి క్రాస్‌రోడ్, కారేపల్లిలో జరిగిన సదస్సులో ఏఎంసీ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ. 8110 ధర ప్రకటించిందన్నారు. మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పని సరిగా సీసీఐ కేంద్రాలలో పత్తి విక్రయించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో ఆక్రమాలను నివారించటానికి సీసీఐ మోబైల్ యాబ్ తీసుకవచ్చిందని తెలిపారు. పత్తి అమ్ముకునే రాతు లు ఈ యాఫ్‌లో స్లాట్ బుక్ చేసు కోవల్సి ఉంటుంద న్నారు. దీని ద్వారా సీసీఐ కేంద్రాల వద్ద రైతుల రద్ది ని నియంత్రించ వచ్చన్నారు. నాణ్యమైన పత్తిని సీసీఐ కేంద్రాలను తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, మున్నేరు, మధు, రవి, రైతులు పాల్గొన్నారు.